# తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ అర్హత పరీక్ష-2016

## అభ్యర్థులకు సూచనలు

1. అభ్యర్థులు ఏ సబ్జక్టులో ఐతే ఉపాధ్యాయులుగా కాగోరుచున్నారో ఆ సబ్జక్టులోనే తప్పనిసరిగా TET పరీక్ష రాయాలి. లాంగ్వేజ్–I విషయానికొస్తే 10వ తరగతి వరకు చదివిన మీడియంగాని లేదా మొదటి భాష (I[st] language) గాని ఎంచుకోవాలి.

2. భాషా పండితులు/ స్కూల్ అసిస్టెంట్ (languages) విషయంలో ఆ సంబంధిత భాషను మాత్రమే లాంగ్వేజ్–I గా ఎంచుకోవాలి.

3. ఒకసారి దరఖాస్తు సమర్పించిన తర్వాత పేరు, పుట్టిన తేది, విద్యార్హతలు, లాంగ్వేజ్–I కింద ఎంచుకున్న భాష, పరీక్ష రాయదలచిన సబ్జక్టులు (Maths/ Science, Social Studies), పరీక్ష కేంద్రాలకు సంబంధించిన వివరాలు మార్చబడవు. ఒకవేళ దరఖాస్తులో పైన పేర్కొన్న అంశాలలో తప్పులు దొర్లినట్లయితే అట్టి వారు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలి.

4. పైన పేర్కొన్న అంశాలలో కాకుండా ఇతర అంశాలలో ఏవైనా మార్పులు చేయాల్సి ఉంటే కంప్లయింట్ (complaint) బాక్సు ద్వారా మార్పు చేయాల్సిన వివరాలు సమర్పించాలి.

5. గత టెట్‌లకు సంబంధించిన హాల్ టికెట్ (Hall Ticket) నెంబర్ల కొరకు aptet.cgg.gov.in లో చూడండి. అయినప్పటికిని నెంబర్లు లభించనట్లయితే ఫోన్ ద్వారా TSTET Cell ను సంప్రదించాలి.